# పేదల పాలిట వరం.. కల్యాణలక్ష్మి

- మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్
- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నెల్లికుదురు/కేసముద్రం, ఫిబ్రవరి 21: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేదల పాలిట వరమని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. నెల్లికుదురు తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం మండలంలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలనతో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. త్వరలోనే ఆసరా పెన్షన్ రూ.4వేలకు పెంచే యోచనలో సీఎం ఉన్నారన్నారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో రూ.2.50కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. మండలంలోని శ్రీరాజ్యాతండా, రావిరాల గ్రామాల్లో మంజూరైన రూ.10లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేశ్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ రెహమాన్, ఎంపీటీసీ గంజీ గోవర్ధన్ రెడ్డి, నాయని సత్యపాల్‌రెడ్డి, కాసం లక్ష్మారెడ్డి, ఇస్లావత్ సుందర్, గోగుల మల్లయ్య, రవి, పట్నంశెట్టి నాగరాజు, వెంకట్ రెడ్డి, రవి, శంకర్, శ్రీను పాల్గొన్నారు. కాగా, కేసముద్రం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ బుధవారం తహసీల్దార్ దామోదర్‌తో కలిసి 25మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. డిసెంబర్ 7 తర్వాత వివాహాలు జరిగిన వారికి రూ.లక్షతోపాటు తులం బంగారం అందించనున్నట్లు తెలిపారు. వైస్ ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న, సింగిల్ విండో వైస్ చైర్మన్లు అల్లం నాగేశ్వర్‌రావు, అంబటి మహేందర్‌రెడ్డి, బండారు వెంకన్న, గుగులోత్ దస్రూనాయక్, రావుల మురళి, తరాల వీరేశ్, నవాజ్, అయూబ్‌ఖాన్ తదితరులు ఉన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

## కుక్కదాడిలో ముగ్గురికి గాయాలు

కేసముద్రం, ఫిబ్రవరి 21: కుక్క దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని తాళ్లపూసపల్లిలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన ఉప్పలయ్య ద్విచక్రవాహనంపై వెళ్తుండగా కుక్క దాడి చేసింది. మారేడు వృషి, వేదాన్షు ఇంటి ఎదుట ఆడుకుంటుండగా అదే కుక్క దాడి చేసి కాలుకు గాయం చేసింది. చికిత్స కోసం మహబూబాబాద్ హాస్పిటల్‌కు తరలించారు. ఒకేరోజు ముగ్గురిపై కుక్క దాడి చేయగా గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

## మహిళపై దాడి కేసులో ఇద్దరి రిమాండ్

నర్సింహులపేట, ఫిబ్రవరి 21: మహిళపై దాడి చేసిన కేసులో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు. ఎస్సై గండ్రాతి సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అమీర్యాతండాకు చెందిన భూక్య కౌసల్యపై అదే తండాకు చెందిన భూక్యా నరేశ్, మహేశ్ కర్రలతో దాడి చేశారు. కౌసల్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తొర్రూరు సివిల్ కోర్టు జడ్జి సరిత 14రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ధరావత్ శిరిష** W/o: **నరేందర్, వయస్సు** : 30సం||లు, **వృత్తి** : వ్యవసాయ కూలీ, **నివాసం** : ఇ.నెం. 2-95/సి, రాజుతండ, అమ్మపాలెం గ్రామం, డోర్నకల్ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** గ్రామపంచాయితీ అమ్మపాలెం, మండలం, మండల పరిషత్తు, డోర్నకల్ పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిస్ట్రారు వరంగల్ మహబూబాబాద్ సబ్‌రిజిస్ట్రార్ వారి పరిధిలోని గల అమ్మ పాలెం గ్రామములోని గ్రామపంచాయితీ డోర్ నెం. 2-95/C కి సంబంధించిన రేకుల కప్పు గల గృహ విస్తీర్ణము : 232.00 చ||ఫీ|| **డాక్యుమెంట్ నెం. 891/2024,** మరియు దానికి సంబంధించిన మింజుమలే ఖాళీ స్థల విస్తీర్ణము : 574-00 చ||గ|| సమము : 479-00చ||మీ||లు గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** దారావత్ చంద్రు గారి గృహము, **పడమర :** గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** బానోత్ వీరన్న గారి స్థలము, **దక్షిణము :** ఆంగోతు రాంచంద్ గారి గృహము.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

## పుష్పగుచ్ఛం అందజేత

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 21 : ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ తిరుపతిరావును బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొండ్ర ఎల్లయ్య ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ద్రైద భద్రయ్య, పులి శ్రీను, మోతీలాల్ సుధారాణి, బాలరాజు, నాగరాజు, రాధ పాల్గొన్నారు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**PLOT FOR SALE**



★ఈ రోజే ఇల్లు కట్టుకోవచ్చు-కాటేజ్/గెస్ట్‌హౌజ్/కొరకు 1 గజం రూ|| 3000/- మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్) కు 2 కి.మీ., యాదగిరి గుట్టకు 4 కి.మీ., ఇండ్ల మధ్యలో - లిమిటెడ్ ప్లాట్లు A. ప్రవళిక **9581478475**
NTW-000

★**హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ,** బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

**WANTED**

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

**CHANGE OF NAME**

I, the under signed **BOPPISHETTI SULOCHANA** (New Name) previously called **BOBBISHETTI SULOCHANA** (Old Name) and Residing at Flat No. C4, Ganesh Apartments, KLN Reddy Colony, Hanamkonda, Hanumakonda District-506001 T.S, India., and solembly declare.

**సెప్టిక్ ట్యాంక్ క్లీనర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565



బయ్యారం : సారక్కను గద్దెల వద్దకు తీసుకువస్తున్న పూజారులు



డోర్నకల్ : సమ్మక్క, సారలమ్మ గద్దెలకు జల బిందెలను తీసుకొస్తున్న వడ్డెలు

# మినీ మేడారం జాతరలు షురూ

- నందిమేడారం, కస్నాతండా క్రాస్‌రోడ్డు, చింతలగట్టులో కొలువు దీరిన సారలమ్మ
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

బయ్యారం/డోర్నకల్/గూడూరు, ఫిబ్రవరి 21: జిల్లా వ్యాప్తంగా మినీ మేడారం జాతరలు షురువయ్యాయి. నంది మేడారంగా ప్రసిద్ధిగాంచిన నామాలపాడు ఆలయంలో వనదేవతలు సమ్మక్క-సారలమ్మ జాతర బుధవారం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజుల జాతరలో తొలిరోజు పక్కనున్న చిలుకల గుట్ట నుంచి గిరిజన సంప్రదాయ పద్ధతుల్లో చిన్న పిల్ల రూపంలో సారలమ్మను తీసుకువచ్చి గద్దెలపై ఉంచారు. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి తుర్సం సాంబలక్ష్మి పూజలు చేశారు. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాల కాంతులతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. రంగుల రాట్నం, వీల్ బైక్, బ్రేక్ డ్యాన్స్, వీల్ కారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గురువారం సమ్మక్కను పక్కనున్న చిలకలగుట్ట నుంచి గద్దెపైకి తీసుకవచ్చి రాత్రి పగిడిద్దరాజుతో కల్యాణం నిర్వహిస్తారు. మరుసటి రోజు సమ్మక్క, సారలమ్మ చిలకల గుట్టకు వెళ్లడంతో జాతర ముగుస్తుంది. గంధంపల్లి, కొత్తపేట ఆలయాల్లోనూ జాతర ప్రారంభమైంది. బయ్యారం ఎస్సై ఉపేందర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. డోర్నకల్ మండలం కస్నాతండా క్రాస్ రోడ్డు వద్ద సమ్మక్క, సారలమ్మ జాతర ప్రారంభమైంది. వడ్డెలు జలబిందెలను మేళతాళాలు, డీజే చప్పుళ్లతో గద్దెలకు తీసుకొచ్చారు. సమ్మక్క, సారలమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గూడూరు మండలం చింతలగట్టు జాతరలో సారలమ్మ గద్దెకు చేరింది. భక్తులు, శివసత్తులు పూనకాలతో సారలమ్మను స్వాగతించారు. మట్టెవాడ నుంచి సారలమ్మను సిద్ధబోయిన వంశస్తులు గిరిజన వడ్డెలు గద్దెలకు చేర్చారు. బుధవారం మండలంలోని జగన్నాయకులగూడెం నుంచి పెనక వంశానికి చెందిన వడ్డెలు గోవిందరాజులు, నాగులమ్మ, పగిడిద్దరాజును గద్దెలకు తీసుకువచ్చారు. గురువారం సమ్మక్క తల్లిని గద్దెకు తీసుకురానున్నారు. శుక్రవారం గద్దెలపై ఉన్న అమ్మవార్లకు భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. శుక్రవారం 4లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నారు.



రైతువేదికలో సామాజిక తనిఖీ చేస్తున్న ఏపీడీ శాంతకుమారి

## ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

నెల్లికుదురు, ఫిబ్రవరి 21: మండలంలో చేసిన ఉపాధి పనులపై బుధవారం స్థానిక రైతువేదికలో సామాజిక తనిఖీ నిర్వహించారు. ఏపీడీ శాంతకుమారి మాట్లాడుతూ జూలై 2021 నుంచి మార్చి 2023 వరకు మండలంలోని 36 గ్రామాల్లో రూ.13కోట్లతో ఉపాధి పనులు జరిగాయి. ఈ నిధులతో చేపట్టిన ఎస్ఎంసీ ట్రెంచ్, ఓసీటీ, నీటి కాల్వలు, చెరువు పూడికతీత పనులు, రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటడం తదితర పనులకు రూ.13కోట్లు వెచ్చించారు. ఆయా పనులపై ఈనెల 8 నుంచి ఈనెల 21 వరకు గ్రామాల్లో చేసిన తనిఖీలపై సామాజిక తనిఖీ జరుగుతున్నదని చెప్పారు. 12 గ్రామాల్లో జరిగిన పనులపై సామాజిక తనిఖీ పూర్తయిందని, 24 గ్రామాల్లో జరిగిన పనులపై సామాజిక తనిఖీ గురువారం జరగను న్నట్లు తెలిపారు. ఎంపీడీవో శేషాద్రి, ఏపీవో మాధవి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జాతరను పర్యావరణ హితంగా జరుపుకోవాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 21 : మేడారం జాతరను ప్లాస్టిక్ వాడకుండా పర్యావరణ హితంగా జరుపుకోవాలని గాదె రుక్మారెడ్డి హైస్కూల్ నిర్వాహకులు కమ్మగాని కృష్ణమూర్తి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలను అధికంగా వాడటం వల్ల జాతర పరిసరాల్లో, అడవుల్లో ఉంటే వన్యప్రాణులకు ప్రాణహాని ఉంటుందని, భక్తులు అవసరమైనవన్నీ వెంట తీసుకువెళ్లాలన్నారు. డిపో మేనేజర్ శివప్రసాద్, సుగుణ, నారాయణసింగ్ పాల్గొన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయాలి

బయ్యారం, ఫిబ్రవరి 21 : ఖమ్మం పట్టణంలో మార్చి 3న జరుగనున్న సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ భారీ బహిరంగ సభ జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ జగ్గన్న, మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం కోరారు. బహిరంగా సభ పోస్టర్లను కార్యాలయంలో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ సీపీఐఎంఎల్ ప్రజాపంథా, పీసీసీ సీపీఐఎంఎల్, సీపీఐఎంఎల్- ఆర్ఐ మూడు పార్టీలు ఐక్యమై సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పేరుతో కొత్త పార్టీగా ఆవిర్భవించేందుకు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. బీజేపీ ఎన్డీఏను ఎదుర్కోవడానికి ఫాసిస్ట్ వ్యతిరేక శక్తులు ప్రజాస్వామిక శక్తులు ఉద్యమాలు నిర్మించాలని కోరారు. ప్రజాపంథా నాయకులు ఉమ్మగాని సత్యం, ధనంజయ, వెంకన్న, కృష్ణ, రవి, శ్రీను, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి

## ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

నెల్లికుదురు, ఫిబ్రవరి 21: విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివి ఇంటర్ వార్షిక పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండియర్ విద్యార్థులకు ఫస్టియర్ విద్యార్థులు బుధవారం వీడ్కోలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిభా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సంస్కృతి కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు అలరించాయి.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎవరు?

- రావిరాలలో ఎమ్మెల్యే మురళీనాయక్‌ను నిలదీసిన శ్రేణులు
- సమాచారం ఇవ్వకపోవడంపై ఆగ్రహం

నెల్లికుదురు, ఫిబ్రవరి 21: మండలంలోని రావిరాల గ్రామ కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు భగ్గుమంది. ఎవరికి వారే పార్టీ గ్రామ అధ్యక్షుడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుంటున్నారు. బుధవారం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఎమ్మెల్యే డాక్టర్ భుక్యా మురళీనాయక్ రాగా ఆయన సమక్షంలోనే వర్గపోరు బహిర్గతమైంది. సీసీ రోడ్డు పనులను ప్రారంభించి పార్టీ ముఖ్య నాయకులతో మాట్లాడుతుండగా అసలు ఈ గ్రామానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడెవ్వరు? గ్రామశాఖ అధ్యక్షులు ఎంతమంది ఉంటారు? అని పార్టీ శ్రేణులు ఆయన్ను నిలదీశారు. వాస్తవానికి పార్టీ అధిష్ఠానం గ్రామశాఖ అధ్యక్షుడిగా బండపల్లి కృష్ణను ఎన్నుకున్నప్పటికీ అతడికి గ్రామంలో ఎమ్మెల్యే కార్యక్రమం ఉందనే సమాచారం ఇవ్వకపోవడంతో వర్గపోరు నడుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరువర్గాల మధ్య వాదనలు జరిగాయి.

## చిన్నగూడూరులో వీధిలైట్ల ఏర్పాటు

**'నమస్తే' కథనానికి స్పందన**

చిన్నగూడూరు, ఫిబ్రవరి 21: మండల కేంద్రంలోని పలు కాలనీల్లో రెండు వారాలుగా వీధిలైట్లు వెలగక చీకట్లు అలుముకున్నాయి. దీంతో 'వీధిలైట్లు ఏర్పాటు చేయాలి' అనే కథనం 'నమస్తే తెలంగాణ'లో బుధవారం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ అధికారులు బుధవారం చిన్నగూడూరులోని రామాలయంతోపాటు పలు వీధుల్లో సిబ్బందితో వీధిలైట్లను ఏర్పాటు చేయించారు. 'నమస్తే తెలంగాణ'కు పలు కాలనీల వాసులు కృతజ్ఞతలు తెలిపారు.



రామాలయం ఆవరణలో వెలుగుతున్న వీధిలైట్లు

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



తొర్రూరు: సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాములు

తొర్రూరు/మహబూబాబాద్ రూరల్/ కురవి/ కేసముద్రం, ఫిబ్రవరి 21: అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవాన్ని బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం నేతృత్వంలో నిర్వహించగా ప్రిన్సిపాల్ డాక్టర్ బొలగాని రాములు మాట్లాడారు. మాతృభాష తెలుగు ఔన్నత్యాన్ని కాపాడుకుని, భవిష్యత్ తరాలకు అందించాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ బానోత్‌రెడ్డి, కళాశాల ఐక్యు ఏసీ కో ఆర్డినేటర్ అడెపు వెంకటరమణ, తెలుగు విభాగం లెక్చరర్ ఈదెల చంద్రమౌళి, బేతమల్ల మధుసూదన్, అకాడమిక్ కో ఆర్డినేటర్ డి.సునీత, ఎన్ఎస్ఎస్ కళాశాల కో ఆర్డినేటర్ డాక్టర్ పి.రోహిణి, కళాశాల పరీక్షల ఇన్‌చార్జి యెల్జి రమేశ్, అంజు ఆరా, రావుల సునీల్, టి.వెంకన్న, జి.విజయ్, తూము శారద, ఎం.కృష్ణవేణి, ఎస్.రాధిక, కె.రజిత, జి.రాజేందర్‌రెడ్డి, వి.సోమేశ్వర్, జి.నగేశ్‌బాబు, కంభంపాటి స్వర్ణ, బేతి రాజేశ్ పాల్గొన్నారు. మహబూబాబాద్ మండలం అనంతారం మోడల్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అమరావతి మాట్లాడారు. వివిధ యాక్టివిటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు ఐలయ్య, రవికుమార్ అభినందించారు. కురవి మండలం సూదనపల్లి ఎంపీ యూపీఎస్‌లో విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. హెచ్ఎం వెంకన్న మాట్లాడుతూ మాతృభాషను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఉపాధ్యాయులు ప్రదీప్‌కుమార్, అంజద్ పాషా, విజయ్, అస్మత్‌పాషా, సంధ్యారాణి, సురేశ్ పాల్గొన్నారు. కేసముద్రం, నర్సింహులగూడెం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, పాటల, తెలుగు పద్యాలు, సామెతలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. హెచ్ఎం రాజు, రమేశ్ మాట్లాడారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఆగుర్తి సురేశ్, లక్ష్మీకుమారి, సత్యనారాయణ, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, కృష్ణవేణి, మధు, యాదగిరి ఉన్నారు.

# గ్రామాల్లో రోడ్లపై మురుగునీరు



పిచ్చిరాంతండాలో బురదమయంగా మారిన రోడ్డు

నర్సింహులపేట, ఫిబ్రవరి 21: గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం ముగిసిన తర్వాత పాలన అస్తవ్యస్తంగా మారింది. నియామకమైన ప్రత్యేకాధికారుల నిర్లక్ష్యంతో పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణ, తాగునీటి సరఫరాలో గందరగోళం నెలకొంది. మండలంలోని అజ్మీరాతండా గ్రామ పంచాయతీ ప్రధానవీధిలో మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. ప్రజలు కాలినడకన వెళ్లలేని పరిస్థితి ఉంది. నర్సింహులపేట గ్రామ పంచాయతీ పరిధిలోని పిచ్చిరాంతండా నుంచి ఇతర తండాలకు వెళ్లే ప్రధాన రహదారిపై మురుగునీరు ప్రవహిస్తోంది. వాహనాలు వెళ్లేప్పుడు బురద ప్రజలపై పడుతోంది. ప్రత్యేకాధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకుని పరిష్కరించాలని తండాలవాసులు కోరుతున్నారు.



పెద్దముప్పారంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త రాంబాబు

## యాజమాన్య పద్ధతులపై అవగాహన

దంతాలపల్లి, ఫిబ్రవరి 21: ఆయిల్ పామ్ సాగులో రైతులు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. బుధవారం మండలంలోని పెద్దముప్పారంలో రైతు సుదర్శన్‌రెడ్డి ఆయిల్ పామ్ క్షేత్రంలో మండలంలోని 610 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుచేసిన 78 మంది రైతులకు పంట సాగుపై ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో చీడపీడలు, కోతులు, దొంగల బెడద ఉండదన్నారు. అధిక దిగుబడితోపాటు లాభాలు వస్తాయని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ మేనేజర్ భవాని ప్రసాద్, ఏఈవో సందీప్, ఉద్యాన అధికారి రాకేశ్, వెంకట్‌కుమార్, అవినాశ్, ప్రసాద్‌బాబు, అశోక్ పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందిస్తున్న సమ్మయ్య గౌడ్

## పరీక్షల భయాన్ని వీడాలి

కేసముద్రం, ఫిబ్రవరి 21: విద్యార్థులు పరీక్షల భయాన్ని వీడాలని మండల నోడల్ అధికారి కొత్త జగన్‌మోహన్‌రెడ్డి, సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ అన్నారు. మండలంలోని కల్వల మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం, పదో తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 200మంది విద్యార్థులకు సుమారు రూ.25వేల విలువైన పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ క్రమశిక్షణ పెంపొందించుకోవాలని, సెల్ ఫోన్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ తిరుమల్‌రావు, గ్రామస్తులు దామరకొండ ప్రవీణ్‌కుమార్, సామల నర్సయ్య, మోడెం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు కిరణ్‌రెడ్డి, శాంతికిరణ్, ఏఎన్ఎం కవిత ఉన్నారు.



ప్రిన్సిపాల్ వనజకు జ్ఞాపికను అందిస్తున్న పదో తరగతి విద్యార్థులు

## విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి

తొర్రూరు, ఫిబ్రవరి 21: విద్యార్థులు ఉన్నతమైన లక్ష్య సాధనకు కృషి చేయాలని గురుకులం ప్రిన్సిపాల్ పసునూరి వనజ అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని పిల్లలు గుర్తించి ఉత్తమంగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల శ్రమకు తగిన గుర్తింపునివ్వాలన్నారు. ఏ పనికైనా ప్రణాళిక ముఖ్యమని, సిలబస్‌ను, సబ్జెక్టును విభజించుకుని సాధన చేస్తే వార్షిక పరీక్షల్లో విజయం సాధిస్తారన్నారు. స్కూల్ కో ఆర్డినేటర్ శ్రీవిద్య, కేసర్ జీనత్, కాలేజ్ కో ఆర్డినేటర్ స్నేహలత, అకాడమిక్ కో ఆర్డినేటర్ రూహీన పాల్గొన్నారు.



ఆలయంలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

## రామాలయంలో అన్నదానం

మరిపెడ, ఫిబ్రవరి 21: మున్సిపల్ కేంద్రంలోని సీతారామాంజనేయ ఆలయంలో రాములోరి జన్మ నక్షత్రం పునర్వసు సందర్భంగా బుధవారం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ అర్చకుడు శ్రీమన్నారాయణాచార్యులు ఆధ్వర్యంలో మూలమూర్తులకు పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా పఠించారు. నిర్వాహకులు గంట్ల రంగారెడ్డి, బోనగిరి సత్యనారాయణ, వుల్లి శ్రీను, గర్రెపల్లి కాంతారావు, దిలీప్, వెల్మరెడ్డి నర్సిరెడ్డి, వెంపటి బుచ్చిరామయ్య, వెంపటి కృష్ణమూర్తి, వెంపటి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ రూప్లానాయక్, పువ్వాడ నర్సయ్య పాల్గొన్నారు.

## సత్యనారాయణస్వామి ఆలయంలో చోరీ

దంతాలపల్లి, ఫిబ్రవరి 21: మండలంలోని కుమ్మరికుంట్లలో సత్యనారాయణస్వామి దేవస్థానంలో చోరీ జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మంగళవారం అర్ధరాత్రి ఆలయం వెనుక తాళం పగులగొట్టి లోపలికి చొరబడ్డారు. హుండీని పగులగొట్టి నగదు చోరీ చేశారు. గ్రామంలో వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

చిన్నగూడూరు, ఫిబ్రవరి 21: అక్రమ వ్యాపారాలపై నిఘా పెంచి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జాన్సీ హెచ్చరించారు. ఆకేరు నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేశారు. బాధ్యులపై కేసు నమోదు చేసి ఆర్టీవో, మైనింగ్‌కు రాసినట్లు బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ బెల్లం, గుడుంబా, రేషన్‌బియ్యం తదితర నిషేధిత వస్తువుల విక్రయాలు జరిపితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు. ఇసుక రవాణాకు అధికారుల నుంచి అనుమతులు తప్పకుండా పొందాలన్నారు. పోలీస్ సిబ్బంది నరేశ్ ఉన్నారు.



స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లను చూపుతున్న ఎసై జాన్సీ




ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

## సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన

గార్ల, ఫిబ్రవరి 21: ఢిల్లీ సరిహద్దుల్లో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై లాఠీచార్జ్, పొగ బాంబుల దాడులను ఖండిస్తూ సీపీఎం నాయకులు బుధవారం మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కందునూరి శ్రీనివాస్, గడ్డిపాటి రాజారావు, వంగూరి వెంకటేశ్వర్లు, నాగరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.